క్లుప్తంగా

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

సైదాపురం: తుపాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరాను పునరిద్ధరించారు. నీట మునిగిన వరి, నెలకొరిగిన బొప్పాయి, నిమ్మ చెట్లను శనివారం వ్యవసాయ సహాయకులు రాకుమారి, పుష్ప పరిశీలించారు. సైదాపురం, చా గణం గ్రామాలకు మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరా రాగా మిగిలిన పల్లెలకు శనివారం నాటికి పునరుద్ధరించారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు



తులసిపూజ చేస్తున్న మహిళలు

గూడూరురూరల్: పట్టణంలోని ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవన్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తులసిపూజ, విష్ణు సహస్రనామ పారాయణం, ఉసిరి చెట్టుతోపాటు పార్వతీ పరమేశ్వరులకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఏ శివకుమార్, సీ శ్రీనివాసరావు, డీబీ శ్రీనివాసరావు, పురుషోత్తమరావు, ఆర్ మల్లికార్జునరావు, వీ నరసింహరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 13.102 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 13.102 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరదకాలువ నుంచి జలాశయానికి 150 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం



లక్ష్మీనరసింహస్వామి కల్యాణం జరుపుతున్న అర్చకులు

రాపూరు: మండలంలోని పెంచలకోనలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేకువజామున అభిషేకం, సుప్రభాతం, పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నిత్యకల్యాణ మండపంలో కొలువు దీర్చి విశేషాలంకరణ చేసి, వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిర్చుచిలో కొలువు తీర్చి సహస్రదీపాలంకరణ మండపానికి వేంచేపు చేసి, ఊంజల్ సేవ నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాపూరు: అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న హెల్పర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ సునందన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రాపూరు, సిద్ధవరం, కలువాయి మండలం చవటపల్లె గ్రామాల్లో హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టుల కోసం ఓసీ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎనిమిదో తరగతి పూర్తి చేసి, 21–35 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత సచివాలయంలో ఆన్‌లైన్ ద్వారా ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నేడు

చిల్లకూరు: మండల కేంద్రంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పెళ్లకూరుకు చెందిన చాగణం ట్రస్టు ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిల్లకూరులో వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అంతుచిక్కని వ్యాధితో గేదెలు మృతి

సైదాపురం: మండలంలోని మొలకలపూండ్ల గ్రామంలో వారం రోజులుగా అంతుచిక్కని వ్యాధితో సుమారు 50 గేదెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించి గేదెలు మృతి చెందకుండా చర్యలు తీసుకోవాలని పాడి రైతులకు కోరుతున్నారు.

శ్లాబు పెచ్చులు పడి మహిళకు గాయాలు

వాకాడు: మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన పోతుగుంట అంకమ్మ అనే మహిళ తన ఇంటి శ్లాబు పెచ్చులు ఊడి పైన పడడంతో తీవ్ర గాయాలు తగిలాయి. స్థానికుల కథనం మేరకు.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంకమ్మ ఇల్లు దెబ్బతినడంతో శనివారం మంచంపై నిద్రిస్తున్న సమయంలో పెద్ద పెచ్చులు ఊడి పైన పడ్డాయి. దీంతో అంకమ్మకు తలపై, ముఖంపై బలమైన గాయాలు తగిలాయి. వెంటనే స్థానికులు ఆటోలో వాకాడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బాధితులకు అండగా ప్రభుత్వం





దక్కిలి: వాక్యం ఎస్టీ కాలనీలో సరుకులు పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గూడూరు: సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

గూడూరురూరల్: ప్రభుత్వం తుపాను బాధితులకు అండగా ఉందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. గూడూరులోని సనత్‌నగర్‌లో శనివారం వరద బాధితులకు బియ్యం, సరుకులతో పాటు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పెద్ద మనసుతో తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే సాయాన్ని ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని సూచించారని తెలిపారు. గూడూరుకు తాగునీటి పైపులైన్ కోసం రూ.69 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం అంగీకారం తెలిపారని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ తుపాను కారణంగా పంటలు, ఇళ్లు నీట మునిగి అవస్థలు పడిన ప్రజలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి వెంటనే నిత్యావసర సరుకులు అందజేయాలని ఆదేశించారన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శిరీష, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, నాయకులు అజీజ్‌ఖాన్, అల్తాఫ్, అహ్మద్‌బాషా, పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సాయం

దక్కిలి (బాలాయపల్లి): తుపాను కారణంగా నష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరికీ సాయం అందించాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ తెలిపారు. మండలంలోని నిండలి పంచాయతీ వాక్యం ఎస్టీ కాలనీలో శనివారం అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి తుపాన్ బాధితులకు నిత్యావసరకులు పంపిణీ చేశారు. అనంతరం నిండలి–వెంకటరెడ్డిపల్లె మధ్యలో ఉన్న కైవల్యానది చప్టాను పరిశీలించారు. ఎంపీపీ జీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి, ఎన్ సురేష్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి, దేవిక చౌదరి, సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి సీఎం జగన్

వెంకటగిరి రూరల్: పేద ప్రజల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లాలాపేట పంచాయతీలో వరద బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్‌రెడ్డి, మండల కన్వీనర్ కే శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ స్వర్ణమ్మ, నేతలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వేణురెడ్డి, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నగదు అందజేత

దొరవారిసత్రం: వీఎంఆర్, నగర్, వేటగిరిపాళెం, కొత్తపల్లి బుదరమడుగు గ్రామాల్లోని 89 మంది వరద బాధితులకు స్థానిక రెవెన్యూ అధికారులు రూ.1.97 లక్షల నగదును అందజేశారు. అలాగే బియ్యం, నూనె, కందిపప్పును రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో అందజేసి ఆదుకునిందని తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక సాయం

వాకాడు: మండలంలోని బాలిరెడ్డిపాళెంలో వరద బాధితులకు శుక్రవారం రాత్రి సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతోపాటు సరుకులు అందజేశారు. ఎస్ఆర్ఐ వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల దాతృత్వంతో బాధితులు ఎం వెంకటకృష్ణయ్య, సుబ్బమ్మ, బీ చలమయ్య, సుందరమ్మకు రూ.12 వేలు చొప్పున నగదు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి డీ అనంతబాబు, పీవీఎస్ నారాయణరావు, హరీష్‌రెడ్డి, విజయ్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ప్రజల గురించి ఆలోచించే సీఎం జగన్

దక్కిలి: నిరంతరం ప్రజలు గురించి ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం దక్కిలి పంచాయతీ నరసనాయుడుపల్లెలో తుపాన్ బాధితులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఎస్ వేమక్క, ఎంపీటీసీ సభ్యురాలు ఎం వెంకటరమణమ్మ, నేతలు డీ రవీంద్రారెడ్డి, ఎం మునిరత్నారెడ్డి, కే వేణుగోపాల్, పీ రమణయ్య, ఎం నారాయణరెడ్డి, పీ దశరథరామిరెడ్డి, డీపీ యాదవ్ పాల్గొన్నారు.

అండగా ప్రభుత్వం

చిట్టమూరు: తుపాను ప్రభావంతో నష్టపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం దరఖాస్తు, చింత లతోపు, అరవపాళెం, గునపాడు, మెట్టు గ్రామాల్లో నేతలు ప్రభుత్వం అందజేసిన బియ్యం, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, వంట నూనె, కంది పప్పును వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు ఎంపీటీసీ సభ్యురాలు అర్చన, వైఎస్సార్ సీపీనేతలు కరుణాకర్‌రెడ్డి, పీ విష్ణురెడ్డి పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీరు సరఫరా

చిల్లకూరు: మండలంలోని తమ్మినపట్నం పంచాయతీలోని గ్రామాలకు కృష్ణపట్నం అదానీ పోర్టు యాజమాన్యం ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తోంది. తుపాను కారణంగా తమ్మినపట్నం పంచాయతీలో విద్యుత్ సరఫరా లేక వారం రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ సుబ్రహ్మణ్యం పోర్టు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పోర్టు యాజమాన్యం తాగునీటిని సరఫరా చేస్తోంది. పోర్టు ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఇబ్బంది ఉన్న సమయంలో అదానీ పోర్టు అండగా నిలుస్తుందని అన్నారు. అలాగే విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో కూడా సంబంధిత శాఖకు తమ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సరుకులు పంపిణీ

కోట: మండలంలోని వంజివాక, కొక్కుపాడులో తుపాను బాధితులకు శనివారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పీ సంపత్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ రమణయ్య, గురుస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







దొరవారిసత్రం: బాధితులకు సరుకులు అందజేస్తున్న అధికారులు, నేతలు, చిట్టమూరు: అరవపాళెంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి, చిల్లకూరు: ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్న అదానీ పోర్టు ప్రతినిధులు

ప్రతి గడపకూ సంక్షేమం



లబ్ధిదారుతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దీంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని పదో వార్డు మనులాలపేటలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను వింటూ వాటిని పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో నవరత్నాలతోపాటు మరెన్నో పథకాలు అమలు చేసి, ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు నింపారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేసి, పల్లె ముంగిటకే పాలన తెచ్చారని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాల సందర్భంగా సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఎంతగానో ప్రజలకు ఉపయోగపడిందని తెలిపారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికీ తక్షణ సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి, మళ్లీ వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుక సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ శివయ్య, గోపాలకృష్ణ, ఏ శంకరయ్య, ఏ శ్రీనివాసులు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, సీహెచ్ మురళి, నేతలు టీ గణేష్‌రెడ్డి, పేచీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెలికంటికి నేదురుమల్లి పరామర్శ

డక్కిలి మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు వెలికంటి రమణారెడ్డిని వెంకటగిరిలోని ఆయన నివాసంలో శనివారం వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వాకాబు చేశారు.

ముమ్మరంగా సహాయక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి

చిల్లకూరు: తుపాను సమయంలో మండలంలోని పలు ప్రాంతాలు దెబ్బతిన్నప్పటికీ బాధితులకు అధికారుల ద్వారా సహాయక చర్యలను ముమ్మరంగా చేపడుతున్నామని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలంలో సుమారు 3,994 మంది బాధితులను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఇంకా ఎక్కువ మందికి సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేయడంతో వారు గ్రామాల్లో సర్వే చేపట్టారని తెలిపారు. అలాగే ఇటీవల అసైన్‌మెంటు కమిటీ ద్వారా 20 ఏళ్లకు పైగా అనుభవంలో ఉండి, హక్కులు లేని వారికి భూమిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా కొంత మందికి హక్కు పత్రాలు ఇవ్వనందున రెండోసారి అందించేలా క్షేత్రస్థాయిలో సమాచారం తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించడంతో వారు ఆ పని వేగవంతంగా చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే రెండో విడతలో హక్కు పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం పలు శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్వరలో చేపట్టున్ను ఆడుదాం ఆంధ్రకు సబంధించిన కరపత్రాలు, క్రీడా సామగ్రిని విడుదల చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, వైస్ ఎంపీపీ పీ చెంగయ్య, ఎంపీడీఓ వెంకటసూర్యసాయి, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికే ‘ఆడుదాం ఆంధ్ర’



క్రీడా కిట్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక

నాయుడుపేట: యువత సంపూర్ణ ఆరోగ్యానికే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. శనివారం నాయుడుపేట మున్సిపాలిటీలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. 15 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం, క్రీడలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందుండేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ జే వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని, తమ ప్రతిభ చాటి చెప్పాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందికి కిట్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సీ కుమార్, కౌన్సిలర్లు పీ నాగార్జున, డీ రవి, కే జయరామయ్య, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జీ సిద్దయ్య, నాయకులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజ చేస్తున్న అయ్యప్ప భక్తులు

గూడూరురూరల్: పట్టణంలోని రాజావీధిలో ఉన్న వరసిద్ది వినాయకస్వామి దేవస్థానం వద్ద అయ్యప్ప భక్త సమాజం, ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు పాల్గొని, భజనలు చేశారు. అన్నదానం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రసాదాలు స్వీకరించారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

సైదాపురం: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి 18 మెట్లకు పడి పూజలు చేశారు. మండలంలోని అన్నిగ్రామాల్లో అయ్యప్ప మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అయ్యప్ప నామస్మరణతో ఆలయం మార్మోగింది. అనంతరం ఇరుమడి కట్టి కొందరు స్వాములు శబరిమలకు పయనమైన్నారు.

తంబిరెడ్డికి కిలివేటి పరామర్శ



బలరామిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు తంబిరెడ్డి బలరామిరెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శనివారం పరామర్శించారు. నాయుడుపేటలోని శ్రీరామ్ నగర్‌లో తంబిరెడ్డి నివాసానికి చేరుకుని ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అలాగే ఏపీ స్టేట్ మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరింబాయ్ చెంచయ్యకు కాలు విరిగి శస్త్రచికిత్స చేసి ఉండడంతో ఆయన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్‌రెడ్డి, మండల కన్వీనర్ టీ సుబ్రమణ్యం రెడ్డి, ఎల్ సురేష్‌రెడ్డి, ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, హరిబాబురెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజీతో జీవితాల్లో వెలుగులు



నాయుడుపేట: లోక్‌అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు



గూడూరురూరల్: మాట్లాడుతున్న జడ్జి

నాయుడుపేట: రాజీ మార్గంలో కక్షిదారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని నాయుడుపేట సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి సంయుక్త అన్నారు. నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో భాగంగా క్షక్షిదారులతో చర్చించారు. ఇరు వర్గాలను రాజీ చేయడంతో 97 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసులు, 5 బాంక్ కేసులు మొత్తం 110 కేసులు పరిష్కరించారు. అలాగే 1500 ఎస్టీసీ కేసులు పరిష్కరించామన్నారు. మనోవర్తి, రోడ్డు ప్రమాదాలు, ప్రామిసరీ కేసుల్లో రూ.7,59,549 బాధితులకు అందజేశామన్నారు. ఈ లోక్ అదాలత్‌లో మెంటర్ వీ పార్థసారథిరెడ్డి, ఏపీపీ స్వాతిరెడ్డి, న్యాయవాదులు హరినాథ్‌రెడ్డి, పీ చెంగయ్య, దశయ్య, చెంచుకృష్ణయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సోమయ్య, నరసింహారావు, ఎస్ఐలు శ్రీకాంత్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో 1,163 కేసులు పరిష్కారం

సూళ్లూరుపేట: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1,163 కేసులను పరిష్కరించారు. బ్యాంక్ రికవరీ కేసులు 4, ఎస్టీసీ కేసులు 1,064, క్రిమినల్ కేసులు ఆరు, అడ్మిషన్ సీసీ కేసులు 14, చెక్‌బౌన్స్ కేసు ఒకటి, ఎక్సైజ్ కేసులు 62, మాట్రిమోని 2, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ కేసు ఒకటి, ప్రామిసరీ నోట్ల కేసులు 3 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ అనిల్‌కుమార్, అదనపు జ్యుడిషియల్ కోర్టు జడ్జి ఎస్ అనూష, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి వెంకటసుబ్బారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతికుమార్, ఏజీపీ పీ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

గూడూరులో 1,360 కేసులు పరిష్కారం

గూడూరురూరల్: స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన లోక అదాలత్‌లో అన్ని రకాలకు చెందిన 1,360 కేసులను రాజీ చేసి పరిష్కరించి, పరిహారంగా రూ 4.75 కోట్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మురళీధర్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన పెంచుకుని రాజీ మార్గాన్ని ఎంచుకుంటే కేసుల నుంచి త్వరగా బయట పడవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 18, క్రిమినల్ 1,217, బ్యాంకు కేసులు 125, మొత్తం 1,360 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. అడిషనల్ జుడిషియల్ జడ్జి పీ లోక్‌నాథం, ఏజేఎంఎఫ్‌సీ జడ్జి పీ శంకరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో 2,530 కేసులు రాజీ

వెంకటగిరిరూరల్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో 2,530 కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి బీవీ సులోచనారాణి తెలిపారు. క్రిమినల్ కేసులు (అడ్మిషన్) 31 , క్రిమినల్ (రాజీ) 63, భరణం 1, ఎగ్జిక్యూషన్ పిటిషన్ 2, సివిల్ కేసులు (టైటిల్) 4, బ్యాంకు కేసులు 17, బీఎస్ఎన్ఎల్ కేసులు 8, ఎస్టీసీ (సమరీ ట్రైల్ కేసేస్) 2,404 పరిష్కరించినట్లు తెలిపారు.

లక్ష్మీనరసింహుడి సేవలో నెల్లూరు జిల్లా ఎస్పీ



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామివారిని నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి కుటుంబసభ్యులతో కలసి శనివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయాధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి, మూడు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం నిత్యకల్యాణ మండపంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, అందజేశారు. వేద పండితుల ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి, డీఎస్పీ కోటారెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఏడుకొండలు, ఈఓ జనార్దన్‌రెడ్డి, ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

దక్కిలి (బాలాయపల్లి): మండలంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు ఈఓపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బాలాయపల్లె, కాలగండ, పెరిమిడి, పిగిలాం, గొట్టికాడు, సంగవరం, నిండలి, అలిమిలి, హస్తకావేరి, చిలమనూరు, సిద్ధాగుంట, కయ్యూరు, కాట్రగుంట తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేశారు.

వేడుకగా పల్లకీ సేవ



అన్నదానం చేస్తున్న దాతలు

చిల్లకూరు: మండలంలోని కలవకొండలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం పల్లకీసేవ వేడుకగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, విశేషాలంకరణ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. చెన్నైకి చెందిన పీ రామచంద్రారెడ్డి, కవిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. రాత్రి స్వామివారికి పల్లకీసేవ చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈఓ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ జానకిరామిరెడ్డి పర్యవేక్షించారు.

త్వరితగతిన పరిహారం



మాట్లాడుతున్న ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి

నాయుడుపేట: మండలంలో తుపాను బాధితులకు త్వరితగతిన పరిహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాధితులకు నగదు, బియ్యం పంపిణీ త్వరితగతిన అందించామన్నారు. అలాగే వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేశారని చెప్పారు. పంట దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 108, 104 ద్వారా వైద్యసేవలను పొందేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు కట్టా జ్యోతి, ఎంపీడీఓ శివప్రసాద్ పాల్గొన్నారు.

